# వాస్తవం

డిజిటల్ పత్రిక

బుధవారం 15.04.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# అదే వాస్తవం

## ఎట్టకేలకు తెల్సుకున్న కేటీఆర్



కె.ఆర్ ఉన్నమాట



- గత పాలనలో తప్పులు చేశామని అంగీకరించిన చిన్న సార్
- సరిదిద్దుకుంటామని భేషైన ప్రకటన
- సిట్టింగులను మార్చి ఉండాల్సిందన్న అభిప్రాయం వ్యక్తం
- కే.ఆర్ ఉన్నమాట ఎండగట్టిన అంశాలే నేటి కేటీఆర్ నోటి వెంట వెలుడిని మాటలు

ఎట్టకేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాస్తవాన్ని తెలుసోగలిగారు. తాము అధికారంలో ఉన్నప్పుడు అనేక పొరపాట్లు చేశామని, ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటా మన్నారు.ఇక మీదట కార్యకర్తలే కేంద్రంగా రాజకీయాలు చేస్తామని కూడా ఆయన అన్నారు. గడిచిన ఎన్నికల్లో కొన్ని జిల్లాల్లో నాటి బీఆర్ఎస్ సిట్టింగు శాసనసభ్యుల స్థానాలను కొన్నింటిని మార్చి ఉండి ఉంటే మళ్ళీ అధికారం బీఆర్ఎస్‌కే దక్కి ఉండేదన్న అభిప్రయాన్ని వ్యక్తం చేశారు.

12లో..

## మహిళా రిజర్వేషన్‌తో కొత్త యుగం

### ప్రధాని మోదీ

**ఢిల్లీ, ఏప్రిల్14:** భారత నారీ శక్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ లేఖ రాశారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ల కలను సాకారం చేశామని ప్రకటించారు. శాసనసభలు, పార్లమెంటులో మహిళల భాగస్వామ్యం దేశ భవిష్యత్తును మారుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నారీ శక్తి వందన్ అధినియం బిల్లు చట్టం మాత్రమే కాదని, దేశ నిర్మాణంలో మహిళలకు లభించిన గౌరవమని వెల్లడించారు. మహిళల అభివృద్ధి నుంచి 'మహిళల నేతృత్వంలోని అభివృద్ధి' దిశగా భారత్ అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. దేశం 'వికసిత్ భారత్'గా మారడంలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. ఈ చారిత్రక మార్పును స్వాగతిస్తున్న భారత నారీ శక్తికి ప్రధాని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మహిళా బిల్లు చట్టం అమలు చేసేందుకు తమ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



## డీలిమిటేషన్‌పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

### సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్14 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చలు జరపాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాల ద్వారానే నిర్ణయం తీసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ప్రభావం చూపే అంశం కావడంతో బాధ్యతాయుతంగా ఈ లేఖ రాసినట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళా రిజర్వేషన్, పునర్విభజన, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను ఒకదానితో ఒకటి ముడిపెట్టి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని, అవి పూర్తిగా వేర్వేరు విషయాలని స్పష్టం చేశారు.మహిళల రిజర్వేషన్ బిల్లుకు భారత జాతీయ కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లలోనే 33 శాతం మహిళల రిజర్వేషన్‌ను యథాతథంగా వెంటనే అమలు చేయాలని సూచించారు. ఆయా రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కేవలం చట్టపరమైన మార్పుకాదని, అది ప్రజాస్వామ్యానికి ఒక నైతిక అవసరమని పేర్కొన్నారు.

## 543 నుంచి 850కి పెరగనున్న ఎంపీ స్థానాలు

### లోక్‌సభలో సీట్ల పెంపునకు కేంద్రం ప్రతిపాదన



పార్లమెంట్‌లో లోక్‌సభ సీట్ల పెంపుపై కేంద్రం తాజా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీని ప్రకారం లోక్‌సభ సీట్లు 543 నుంచి 850కి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు తగిన డ్రాఫ్ట్ కాపీని రూపొందించిన కేంద్రం పార్లమెంట్‌లోని పార్టీలకు, ఎంపీలకు అందజేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో మూడు రోజులపాటు ఈ సమావేశాలు జరుగుతాయి.

7లో..

## మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- మహిళా సాధికారతకు వీ-హబ్ కీలక వేదిక
- డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో కొత్త అవకాశాలు

మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో వీ-హబ్‌ను ప్రారంభించారు.వీ-హబ్ మహిళా సాధికారతకు శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. మహిళలు చిన్న వ్యాపారాల నుంచి సి ఇ ఓ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. ఎసెచ్జీ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పించి మహిళలను ఆర్థికంగా బలపరుస్తామని తెలిపారు.టి-ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికీ ఆధునిక విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.



7లో..

# ఎస్టిపిపీలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**వాస్తవం : జైపూర్**

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఎస్టిపిపిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈడీ శ్రీ సిహెచ్. చిరంజీవి హాజరయ్యారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎస్టిపిపి క్రికెట్ స్టేడియంలో రంగవల్లులతో రూపొందించిన భారీ అంబేద్కర్ చిత్రపటం ఆకట్టుకుంది. ఆ చిత్రపటం చుట్టూ అధికారులు, ఉద్యోగులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం అక్కడి నుంచి మెయిన్ గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. తదుపరి అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహించిన సభలో ఈడీ జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ శిల్పి, గొప్ప సామాజిక, ఆర్థిక వేత్త అని కొనియాడారు. అంబేద్కర్ జయంతిని జ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అంటరానితన నిర్మూలనకు విద్య ఒక్కటే మార్గమని, విద్యాభివృద్ధి ద్వారానే సమాజం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.



ఎస్టిపిపిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 77 మంది పాల్గొనడం అభినందనీయమని అన్నారు. అంబేద్కర్ "బోధించు, సమీకరించు, పోరాడు" అనే నినాదంతో కుల నిర్మూలన కోసం పోరాడారని, దళితులు, మహిళల హక్కుల కోసం విశేషంగా కృషి చేశారని వివరించారు. రాజకీయ అధికారం లేకుండా ఏ వర్గం అభివృద్ధి సాధ్యం కాదని ఆయన భావజాలాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎస్టిపిపి ఎం. నరసింహారావు, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డి. పంతుల, ఎస్సీ లైసన్ ఆఫీసర్ జనగామ శ్రీనివాస్, ఎస్టీ లైసన్ ఆఫీసర్ డి. దేవేందర్ సింగ్, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మెరుగు రాకేష్, పవర్ మెక్ ప్లాంట్ హెడ్ శ్రీ అఖిల్ కపూర్, సీఎంఓఏఐ సెక్రటరీ సంతోష్ కుమార్, ఎస్సోటు ఈడీ వెంకటయ్య, ఎస్సీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పులి సురేష్, ఎస్ఈ (సివిల్) శరాము పాల్గొన్నారు.

# పంచాయతీల్లో ఫైనాన్స్ బిల్లు పై పరిశీలన



**వాస్తవం: జైపూర్**

మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు జైపూర్ మండలంలోని మిట్టపల్లి, కన్కుర్ గ్రామ పంచాయతీలను సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఆదేశాలు, జిల్లా పంచాయతీ అధికారి మార్గదర్శకత్వంలో 15వ ఫైనాన్స్‌కు సంబంధించిన వ్యయాలు, వాటికి సంబంధించిన బిల్లులను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి, కాన్కుర్ గ్రామాల్లో నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సర్పంచ్ కామెర మనోహర్, కాంకూరు సర్పంచ్ కొయ్యాడ సాగరిక, పంచాయతీ కార్యదర్శులు సాయికిరణ్, సురేందర్ పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**వాస్తవం : జైపూర్**

భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా జైపూర్ మండల కేంద్రంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినమ్రంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. సామాజిక అసమానతలను నిర్మూలించేందుకు ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని, దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా గుర్తింపు పొందిందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే రాజ్యాంగ ప్రధాన లక్ష్యమని, ఆ హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ముఖ్యంగా సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. విద్యకు అంబేద్కర్ ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, "చదువు -- సంఘటితమవ్వండి -- పోరాడండి" అనే ఆయన నినాదం నేటి యువతకు దిక్సూచి వంటిదని మంత్రి చెప్పారు. యువత చదువులో రాణించి, ఉన్నత స్థానాలు అధిరోహించి సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వసతులను మెరుగుపరచడం, పేద విద్యార్థులకు ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందించడం జరుగుతోందని వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు కూడా అంబేద్కర్ సేవలను కొనియాడారు. గ్రామస్థులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు



పాల్గొని అంబేద్కర్ ఆశయాలను పాటించాలని సంకల్పించారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరూ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# పౌనూర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**వాస్తవం : జైపూర్**



జైపూర్ మండలం, పౌనూర్ గ్రామపంచాయతీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ వేముల సుధ తిరుపతి గౌడ్ సెక్రటరీ భాస్కర్ కారోబార్ జాడి సమ్మయ్య సీఏ శ్వేత ఆశ వర్కర్,రాజమణి వివో అధ్యక్షురాలు ఈశ్వరి అంగన్వాడి టీచర్ లక్ష్మి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమాజ అభివృద్ధిలో కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# వర్ని పరిసరాల్లో జోరుగా పేకాట

- బెల్యా నాయక్ సమీపం అటవీ ప్రాంతంలో కొనసాగుతున్న పేకాట దందా
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు
- పహారా మధ్య పేకాట
- అటవీ ప్రాంతంలో అడ్డగోలుగా నిర్వహణ
- గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్న వైనం

**వాస్తవం : ఉమ్మడి జిల్లాల బ్యూరో**

వర్ని మండలంలో జోరుగా పేకాట గత కొన్ని నెలలుగా కొనసాగుతోంది. వర్ని పరిసర ప్రాంతాలలో పేకాట ఆడటానికి పేకాట రాయుళ్లు నిజామాబాద్ బోధన్ బాన్సువాడ తదితర ప్రాంతాల నుంచి పేకాట రాయుళ్లు వర్ని మండల కేంద్రానికి వస్తున్నారు. మండలంలోని బెల్య నాయక్ అటవీ ప్రాంతంలో కొన్ని నెలలుగా గుట్ట ప్రాంతాల్లో జోరుగా పేకాట కొనసాగుతున్నా సంబంధిత అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేకాట ఆడేందుకు వస్తున్న వారి వాహనాలను బెల్లా నాయక్ తండాలోని ఆయా చోట్ల పార్కింగ్ చేయించి పలువురు యువకులు పేకాట రాయుళ్లను అటవీ ప్రాంతం వరకు వారి సొంత వాహనాలలో తీసుకెళ్లి అక్కడి నుంచి కొంత దూరం నడిచి సుమారు గుట్ట ప్రాంతంలో 5 కిలోమీటర్ల వరకు వెళ్లి పేకాట స్థావరాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. గత కొన్ని నెలలుగా ఇదే తంతు కొనసాగుతున్నా సంబంధిత అధికారులకు విషయం తెలియదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. యువతతో పాటు పలువురు పేకాట ఆడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పలువురు బాధితుల కుటుంబాలు రోడ్డున పడుతున్న సంబంధిత అధికారులకు చలనం లేకపోవడం దిన్ని బట్టి చూస్తే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చట్టాన్ని అమలు చేయాల్సిన వారే నిర్లక్ష్యం చూపితే పరిస్థితి ఎలా మారుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పేకాట నిర్వాహకులకు సంబంధిత అధికారుల అండదండలు ఉన్నాయని సమాచారం. వర్ని మండలంలో పనిచేస్తున్న అధికారులకు విషయం తెలియకుండానే గత కొన్ని నెలలుగా పేకాట నిర్వాహన కొనసాగుతుందా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. అటవీ ప్రాంతంలో పేకాట రాయుళ్లు పోలీస్ పహారాలాగా పకడ్బందీగా కొన్ని నెలలుగా నిర్వహిస్తున్నారని, వాహనాలను దూరంగా పార్కింగ్ చేసి పేకాట నిర్వాహకులకు సంబంధించిన పలువురు తమ తమ ద్విచక్ర వాహనాలపై పేకాట ఆడే వారిని తీసుకెళ్లి అటవీ ప్రాంతంలో కొంత దూరం నడిపించుకుంటూ వెళ్లి మరి పేకాట నిర్వహిస్తున్నారని ఎవరైనా పోలీసులు ఇటువైపు వస్తే పహారా కాస్తున్న వారు పేకాట ఆడుతున్న వారిని అలర్ట్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే పలుమార్లు స్పెషల్ పార్టీ టీం, ఐడి పార్టీ వారు కొన్నిసార్లు ఇక్కడికి వచ్చి ప్రయత్నించిన పేకాట రాయులు దొరకకపోవడం గమనార్హం. కొందరు పహారా కాస్తు ఆటగాళ్లను సమీకరించి భారి స్థాయిలో పేకాట నిర్వహిస్తున్నారు గుట్టల ప్రాంతంలో జూదార్లు ప్రతి రోజు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు పేకాట ఆడుతున్నారని సమాచారం. ప్రతిరోజు లక్షల్లో చేతులు మారుతుండడంతో నిర్వాహకులు వేల రూపాయలు క్యాట్ నిర్వహించేవారు కేటి రూపంలో 1000 లలో జేబులు నింపుకుంటున్నారని తెలుస్తోంది. పేకాట ఆడేందుకు వస్తున్న వారి వద్ద నుంచి డబ్బులు పోతే వారు తీసుకొచ్చిన వాహనాలను తాకట్టు పెట్టుకొని నిర్వాహకులు డబ్బులు ఇచ్చి మరి పేకాట నిర్వహిస్తున్నారు. యువతతో పాటు పేకాట ఆడుతున్న వారి పరిస్థితి ఆర్థికంగా వెనుకబడి వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అని తెలుస్తుంది. పేకాట నిర్వహిస్తున్న విషయమై సంబంధిత అధికారులకు సమాచారం అందించిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీని వెనుక అసలు మతలబు ఏంటి



అని అర్థమవుతుంది. అటవీ ప్రాంతంలో జోరుగా కొన్ని నెలలుగా పేకాట నిర్వాహకులు అక్కడ అన్ని ఏర్పాట్లు చేసి తమ తమ దందాను మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక టీం ద్వారా నిఘా ఏర్పాటు చేసి, పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సామాన్యులు జూదారులుగా మారి రోడ్డున పడుతున్న వారు మరింత పక్కదారి పట్టకుండా వారి కుటుంబాలు రోడ్డున పడకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

### నిఘా ఏర్పాటు చేసి పేకాట నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం

**వర్ని ఎస్సై వంశీకృష్ణ రెడ్డి**



ఈ విషయమై వర్ని ఎస్సై వంశీకృష్ణ రెడ్డిని వివరణ కోరగా, మండలంలో జరుగుతున్న పేకాట విషయమై నా దృష్టికి రాలేదు. గతంలో పలువురు ఫిర్యాదు చేయగా అక్కడికి వెళ్లి పరిశీలించాం ఎవరు దొరకలేదు. అటవీ ప్రాంతాల్లో పహారా మధ్య పేకాట నిర్వాణ కొరసాగుతుందని తెలుస్తోంది. మరోసారి పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేసి పేకాట నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి

**వలిగొండ : వాస్తవం :**



వలిగొండ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమల యాదగిరి, ముఖ్య అతిథిగా ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి రాములు గంధమల్ల స్వామి రాజు కుసంగి శ్రీనివాస్(పెద్ద) కూసంగి శ్రీనివాస్ బల్లెపూ రాజు బెల్లపు కృష్ణ స్వామి కాశమల్ల శేఖర్ భాస్కర్ బిక్షపతి పాల్గొన్నారు. అనంతరం మాల మహానాడు సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడిగా రాపోలు పవన్ కుమార్ కోశాధికారిగా దాసరి లింగస్వామి సంస్కృతి కార్యదర్శిగా కాశీమల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో ఆవు మృతి



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో మంగళవారం విద్యుత్ షాక్‌తో పాలిచ్చే ఆవు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వట్టిమల్ల గ్రామానికి చెందిన గంగారం నాగరాజు అనే రైతుకు సంబంధించిన ఆవుకు గడ్డి మేపడానికి గ్రామ పరిసరాల్లోని పొలం వద్ద కట్టేయగా గడ్డి మేస్తూ పొలంలో తిరుగుతుండగా అప్పటికే తెగిపడిన విద్యుత్ తీగలకు తగిలి అక్కడిక్కడే చెందింది.అటుగా వెళ్ళిన స్థానికులు చూసి యజమాని నాగరాజుకు సమాచారం అందించగా బోరుబోరున విలపిస్తు స్థానిక పశు వైద్యులకు, పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గంగారం సంపత్ మాట్లాడుతూ... విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఆవు సుమారు రూ. 80 వేలవిలువై ఉంటుందని, ఆ ఆవు రోజు 8 లీటర్ల పాలు ఇచ్చేదని, ఇప్పుడు నాగరాజుకి ఉపాధి కోల్పోవడమే కాకుండా నష్టం వాటిల్లిందని, సెస్ అధికారులు, ప్రభుత్వం నష్టపోయిన బాధిత రైతును ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా నవభారత నిర్మాత అంబేద్కర్ 135 జయంతి

**వాస్తవం : లక్ష్మణ్ చందా**

నవభారత నిర్మాత రాజ్యాంగ సృష్టికర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా లక్ష్మణ్ చందలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేసి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రముఖ సంఘ సంస్కర్త మరియు న్యాయ నిపుణులు మరియు దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం పోరాడి అంటరానితనం నిర్మూలనకు జీవితాంతం కృషి చేశాడు. స్వతంత్ర భారత దేశ మొద టి న్యాయ మంత్రిగా సేవలందించారు అని వివరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో గౌరవ లక్ష్మణ్ చందా ఎంపీడీవో రాధా రాథోడ్ మరియు స్థానిక సర్పంచ్ ఓసా కవిత రాజు మరి యు ఉపసర్పంచ్ లక్కల వర్షా రవి మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల



శ్రీనివాస్ , మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్ , డిప్యూటీ తహసిల్దార్ , పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు వీడీసీ సభ్యులు గ్రామస్తులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# మానవీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్

**వాస్తవం : చిగురుమామిడి:**

అంబేద్కర్ మానవీయుడు,దేశంలో సామాజిక సమానత్వం కోసం పోరాడిన దర్శనికూడని పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కొనియాడారు.మండలంలోని చిగురుమామిడి, ఇందుర్తి,చిన్న ముల్కనూరు, సుందరగిరితో పాటు అన్ని గ్రామాల్లో ఆయా గ్రామ పంచాయతీ పాలకవర్గాలు, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ జయంతి ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు వివిధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు పూలు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు.నవాబుపేటలో అంబేద్కర్ జయంతిని గ్రామ పంచాయతీ సర్పంచ్ గుళ్ళ రజిత రాజు,పాలకవర్గం,అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వక్త ప్రముఖ కవి, రచయిత సామాజిక చైతన్యవంతుడు పొన్నాల బాలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తనను తాను పట్టించుకునే వారికి ఏ బాధ ఉండదు కానీ సమాజాన్ని పట్టించుకునే వారికి అన్ని బాధలతో పాటు మనశ్శాంతి ఉండదన్నారు. నిరంతరం సమాజం కోసం కృశించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని,మహనీయులు సమాజం కోసం నిరంతరం పోరాటం చేసినవారన్నారు.బుద్ధుడు,జ్యోతిరావు పూలే వంటి సామాజిక హితం కోసం పోరాడిన మహనీయులను ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం కలిగేలా పోరాటం చేసిన సామాజికవేత్త బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు.ప్రజలు మూఢ నమ్మకాలను వదిలేసి భవిష్యత్ అభివృద్ధి దిశగా సాగాలన్నారు.సమాజంలో మానవత్వంతో ప్రజలు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని జీవించాలన్నారు.అంబేద్కర్ దేశ ప్రజలందరి కోసం లింగ కుల వర్గ వివక్ష లేకుండా ఉండాలనే సంస్కరణలు చేశారన్నారు.ప్రతీ ఒక్కరు విద్య అభ్యసించి గౌరవంగా బతకాలన్నారు.పీడిత బహుజన ప్రజలు సంఘటితమై ప్రశ్నించే పోరాటతత్వం నేర్చుకోవాలన్నారు.ఈ ఆధునిక కాలంలో మహనీయుల భావాలు ఆశయాలవైపు సాగుతూ సాహిత్యంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి సమాజ నిర్మాణానికి ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బి సంపత్,వార్డు సభ్యులు పి తిరుపతి,బి విజేత,ఎ సుజాత, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బోయిని సంపత్,బీఎస్పీ నియోజకవర్గ నాయకుడు బోయిని



బాబు,డీఎస్పీ జిల్లా నాయకుడు తాళ్ళ నరేష్,ఎంఆర్పిఎస్ జిల్లా నాయకుడు ఎడెల్లి సంపత్,మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్,బీసీ సంఘం నాయకుడు గుళ్ళ కనకయ్య, రెడ్డి సంఘం నాయకుడు కూతురు వెంకటరెడ్డి,ప్లంబర్ ఎలక్ట్రీషియన్ పెయింటర్ యూనియన్ సంఘం అధ్యక్షుడు బోయిని విజయ్. అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు బోయిని ఆదిమల్లయ్య,బాబు,శ్రీనివాస్,వివిధ కుల



సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు పాటు పడాలి

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతి**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లాఎస్పీ మహేష్ బి గితే, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్... అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. రవాణా శాఖ రూపొందించిన పోస్టర్ లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ అతిథులు ఆవిష్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న 8 మంది జంటలకు రూ.2 లక్షల 50 వేల ప్రోత్సాహక బాండ్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహనీయుల ఆలోచన విధానంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ దేశానికి స్వాతంత్రం వచ్చాక భారత దేశానికి గొప్ప రాజ్యాంగానికి అందించారని గుర్తు చేశారు. వివిధ కులాల, మతాల ప్రాంతాల సమూహాల ఆలోచన కు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ నిర్మాణాన్ని స్పూర్తిగా తీసుకొని ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలు వారి దేశాల రాజ్యాంగాన్ని రచించాయని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కొనియాడారు. అందరికి పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లాఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. బి ఆర్ అంబేద్కర్ ఆశయం మేరకు పిల్లలకు మంచి విద్యను అందించాలని, ఐక్యత ఇతర అంశాలను బోధించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అరైవ్... అలైవ్ లో భాగంగా జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాజు, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్ర చారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



# నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడులు

**వాస్తవం : హుస్నాబాద్ ;**

సిద్దిపేట జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు నాటు సారా తయారు చేస్తున్నారనే సమాచారంతో మంగళవారం తెల్లవారుజామున అక్కన్నపేట మండలం మల్ చెరువు తండా, దుబ్బ తండా, కపూర్ నాయక్ తండ గ్రామాల్లోని నాటు సారా తయారీ కేంద్రాలపై డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సిద్దిపేట మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హుస్నాబాద్ స్టేషన్ పోలీసులు సంయుక్తంగా దాడులను నిర్వహించినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సీ ఐ పవన్ తెలిపారు. ఈ దాడుల్లో రెండు లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని సారా తయారీకి ఉపయోగించే సుమారు 100 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోశామని, పాత్రలను ధ్వంసం చేసినట్లు చెప్పారు. అలాగే నాటు సారా తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీ ఐ పవన్ మాట్లాడుతూ... నాటు సారా తయారు చేయడం, రవాణా చేయడం, ముడి పదార్థాలను అమ్మడం నేరమని అన్నారు. ఇలాంటి నేరానికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుం





టామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి



**వాస్తవం : అందోల్**

భారత రాజ్యాంగ నిర్మాత న్యాయ కోవిదుడు విశ్వ మానవుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జోగిపేటలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా జోగిపేట పట్టణంలోనీ అంబేద్కర్ జంక్షన్ వద్ద అంబేద్కర్ నిలువెత్తు కాంస్య విగ్రహంకు పూల మాలలు వేసి నివాళులర్పించారు జోగిపేట పట్టణంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలో టిఆర్ఎస్ నాయకులు పి. నారాయణ ముదిరాజ్, డి బి నాగభూషణం, చాపల వెంకటేశం, ఎ. శంకరయ్య, సార శ్రీధర్, బీర్ల శంకర్, ఖాజా పాషా, ఆకుల శంకర్, బాబా ఖాన్, సాయి బాబా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే యువత లక్ష్యం కావాలి

**ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు**

**ఎంజేఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జ్ దర్శనం రాంబాబు, మండల అధ్యక్షుడు చిట్యాల సైదులు**



**వాస్తవం : మాడుగులపల్లి :**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకుని, ఆయన చూపిన బాటలో నడవాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ దర్శనం రాంబాబు, మండల అధ్యక్షుడు చిట్యాల సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంజేఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో దర్శనం రాంబాబు మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ మెచ్చే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ దేనని అన్నారు. చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన వ్యక్తి ఆయనని, నేటి యువత ఉన్నత విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడి అడుగుజాడల్లో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు మండల అధ్యక్షుడు చిట్యాల సైదులు మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాల వల్లే నేడు ప్రభుత్వాలు నడుస్తున్నాయని, ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కులు అందేలా చూడాలన్నారు. సమాజంలో వివక్ష లేని నవ సమాజాన్ని అంబేద్కర్ కోరుకున్నారని, నేటికీ అక్కడక్కడ జరుగుతున్న వివక్షను రూపమాపాలంటే ఆయన భావజాలాన్ని గ్రామ గ్రామాన విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వయోజన ఓటు హక్కు ద్వారా సామాన్యుడికి కూడా అధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఘనుడు అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ మండల విలేకరులు దర్శనం శ్రీను, చిట్యాల సురేందర్, అమరారాపు తిరుమలేష్, బొల్లికొండ సైదులు, భరత్, శ్రీను,జానయ్య, శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు



**వాస్తవం : అందోల్**

అగ్నిమాపక వారోత్సవాలు జోగిపేటలో ఘనంగా జరుపుకున్నారు. జోగిపేట అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14 నాడు ముంబై విక్టోరియా లో ప్రమాదం జరిగి అందులో 66 మంది అగ్ని మాపక సిబ్బంది అసువులు బాసిన సందర్భంగా వారి జ్ఞాపకార్థం ఈ వేడుకలు జరుపుకుంటామన్నారు. ఈ వారుత్సవాలు ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు జరుపుకుంటామన్నారు. ఇందులో అగ్నిమాపక కేంద్ర క్యాలెండర్ ఆవిష్కరించారు. అలాగే వారి జ్ఞాపకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**అగ్నిమాపక వారోత్సవాల**

# వాల్ పోస్టర్‌ల ఆవిష్కరణ



**వాస్తవం: సిరిసిల్ల**

ఈ నెల 14 నుంచి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ లను సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఈనెల 14 నుంచి 20 వరకు దేశ వ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని స్కూల్స్, హాస్పిటల్స్, అపార్ట్మెంట్స్, గ్యాస్ గోడౌన్స్, పెట్రోల్ బంక్స్, సినిమా హాళ్లు, పరిశ్రమలకు వెళ్లి అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఓ నరేందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వాస్తవం: చందుర్తి**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన ప్రతి ఒక్కరు పాటు పడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. చందుర్తి మండలం కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల్లో ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సదర్శించి పాల్గొన్న వారికి ప్రశంస పత్రాలను,అందజేశారు .ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహనీయుల ఆలోచన విధానంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.మండల కేంద్రంలోనీ 450 ట్యాంక్ ద్వారా ఆశిరెడ్డిపల్లి కొత్త చెరువుకు నీరు అందిస్తాం అన్నారు. రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయపక్ష నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, యువకులు, దళితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





### కోమటిచేనులో ఘనంగా

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి

**చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఎస్ఐ ఆంజనేయులు**

**వాస్తవం : కాసిపేట :**



మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం,కోమ టిచేను గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ, జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కోమటిచేను గ్రామంలో యువకులు అందరూ కలిసి "అంబేద్కర్ యువజన సంఘంగా" ఏర్పడి గ్రామ ప్రజల సహకారంతో అన్నదానం చేసి ఆటపాటలతో అందరిలో ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో కాసిపేట ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ..చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని యువత ఉన్నత చదువులు చదివి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. అదేవిధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలను నమ్మి అనుసరించే కోమటిచేను గ్రామ యువకులు అయినా, దుర్గం కృష్ణ,దుర్గం ఈశ్వర్,కుమ్మరి శేఖర్ తదితరులు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే ఉన్నతమైన చదువులు చదివి ఎడ్యుకేషన్‌లో 32 డిగ్రీ పట్టాలు పొంది, భారత రాజ్యాంగాన్ని నిర్మించి, అంటరానితనాన్ని రూపుమాపి,ప్రతి మనిషికి ఓటు హక్కును కల్పించి, పాలకులను సేవకులను చేసి, ప్రజలను రాజులను చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి భారతీయునికి ఆదర్శప్రాయుడే నని,గ్రామంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరించి,కోమటి చేను గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని గ్రామ ప్రజలలో స్ఫూర్తిని నింపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారిలో భాగంగా గ్రామ సర్పంచ్ జాడి.మాణిక్య శంకర్,ఉపసర్పంచ్ కొడప అనంతరావు,రామటెంకి.వాసుదేవ్ బెద్దల శంకర్, రత్నం ప్రదీప్, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో నిర్విరామంగా అన్నదానం

**అన్నదానంతోపాటు స్వీట్లు పంపిణీ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**వాస్తవం : వేములవాడ**



మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో 1820 వ రోజుగా మంగళవారం వేములవాడ రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు అన్నార్తులకు, భక్తులకు అన్నదానంతోపాటు స్వీట్లు పంపిణీ చేశారు.అన్న దాతలుగా చిరంజీవి వేదాన్ష్ లక్ష్మీ నరసింహ బారసాల సందర్భంగా వీరి అమ్మ నాన్న గారైన హైదరాబాద్ వాస్తవ్యులు ఆవుల వెంకటేష్ సాయి- శిరీష దంపతులు, కుటుంబ సభ్యులు, చామనపల్లి, కరీంనగర్ జిల్లా వాస్తవ్యులైన చిన్నారి అర్విక రాయ్ పుట్టినరోజు సందర్భంగా చిన్నారి అమ్మ నాన్న తిప్పర్తి అజయ్ కుమార్- సుస్మిత దంపతులు, తాతయ్య నానమ్మ గారైన తిప్పర్తి ఉమ-లక్ష్మయ్య దంపతులు, శాశ్వత దాతలు డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వర రావు- స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న -సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ -జ్యోతి దంపతులు గణాచారి మరం శైలజ- సాంబశివు దంపతులు, దేవరాజు -ఉమ బాలచందర్ రాజు దంపతులు, రాముడుగు శ్రీలత కొడుకులు కోడళ్ళు ప్రజ్ఞ - శరత్ చంద్ర దంపతులు, శిరీష- సాయిచంద్ర దంపతులు- శర్వాణి -రవిచంద్ర దంపతులు,హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమంలో స్వీట్లు పంపిణీ చేసినట్లు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. మీయొక్క పుట్టిన రోజు పెళ్ళిరోజు, ఇతరత్ర కార్య క్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట భోజనం అందించ డానికి సహకారం అందించే దాతలు ట్రస్ట్ సభ్యులను గాని, 9246939388 నంబర్‌కు సంప్ర దించాలని, ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్,సగ్గు రాహూల్,పసుల శ్రీధర్,గుమ్మడి కుమార్,మధు కవిత, గొట్టం శ్రీనివాస్,గంప గోపాల్,వర్మ పాల్గొన్నారు.

### గట్రాపల్లిలో ఘనంగా

## డా" బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి



**వాస్తవం : కాసిపేట**

మంచిర్యాల జిల్లా,కాసిపేట మండలం,గట్రాపల్లి గ్రామ ప్రజలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆత్రం గంగుబాయి,సీడం గణపతి,వార్డ్ మెంబర్స్,జ్యోతి,ఆత్రం కమల బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆత్రం గంగుబాయి మాట్లాడుతూ..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు విద్య,మహిళా సాధికారత,స్వేచ్ఛ సమానత్వం,మరియు మానవ హక్కులు కల్పించిన గొప్ప మహనీయుడని,గ్రామ ప్రజలందరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలు మోతుబాయ్ రాధ నిర్మల ఇంద్ర బాయి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఆరోగ్యాభివృద్ధి

**నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి**



**చర్ల : వాస్తవం**

క్రీడలు ఆరోగ్యాభివృద్ధికి దోహదపడతాయని, క్రమశిక్షణను స్నేహభావాన్ని,పెంపొందిస్తాయని నెహ్రూకప్ క్రికెట్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి పేర్కొన్నారు.చర్ల యువత ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన చర్ల - 10 మెగా అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ఫ్రెండ్లీ మ్యాచ్ విజేతల బహుమతి ప్రధానోత్సవం వేడుకలో ఆయన పాల్గొని, విన్నర్స్ రన్నర్స్ కు 'ఈనాడు' తెలుగు దినపత్రిక తరపున ట్రోఫీలు అందజేశారు. క్రికెట్ పోటీల నిర్వాహకులను ఆయన అభినందించారు. చర్ల ప్రజల సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# డా:బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలి

**జి.యం.లు**

**వాస్తవం : రామగిరి**

డా:బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ కృషి చేయాలనీ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనర ల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. భారతర త్న,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకల ను సింగరేణి సంస్థ ఆర్.జీ-త్రీ,ఏ.పి.ఏ ఏరియాల ఆధ్వ ర్యంలో స్థానిక రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణం ముం దు గల ప్రాంగణంలో మంగళవారం ఘనంగా నిర్వ హించారు.ఈ వేడుకలకు రామగుండం-3 ఏరియా జన రల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ము ఖ్య అతిథులుగా హాజరై పతాకా విష్కరణ గావించి జ యంతి వేడుకలను ఘనంగా ప్రారంభించారు.ముందుగా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి,చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభా కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ మన దేశం భిన్న సంస్కృతులు,భాషలు,ప్రాంతాలు,ఆహారపు అలవాట్లు కలిగిన దేశం.అణగారిన వారికి ప్రత్యేక హక్కులు అవకాశాలు ఉన్నప్పుడే బడుగు, బలహీనవర్గాలు,కార్మిక వర్గాలు అభివృద్ధి చెందుతాయని అంబేద్కర్ భావించి వారికి ఆ దిశగా హక్కులు కల్పించారన్నారు.ఈ ప్రత్యేక అవకాశాలం దుకుని అభివృద్ధి చెందిన వారు తాము పొందిన ఫలాలను ఇతరులకు కూడా అందేలా కృషి చేయాలన్నారు.డా.బి.ఆర్. అంబేద్కర్ కొందరి వాడు కాదని,అందరి వాడని అన్నారు.జయంతి సందర్భంగా స్థానికంగా ఉన్న వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.వేడుకల్లో భాగంగా జానపద కళాకారులు అంబేద్కర్ ఆశయాన్ని,గొప్పతనాన్ని వర్ణిస్తూ గీతాలు ఆలపించారు.ఈ వేడుకల్లో ఎస్వోటు జీఎం బి.వి.సత్య నారాయణ,గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి,కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి.మహేష్,ఎస్.టి.లైజన్ ఆఫీసర్ ఎల్.వినాయక్,ఓబిసి సంఘాల నాయకుడు తుమ్మ మధుసూదన్,ఎస్.సి,ఎస్.టి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు బత్తుల శంకర్, బాలంకూస్,భుక్య కిషన్ నాయక్, మలోత్ రమేష్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్,సివిల్ డిజియం రాజేంద్ర కుమార్,అధికారులు ఐలయ్య,చంద్ర శేఖర్,ఉదయ్ భాస్కర్,షబ్బీరుద్దీన్,సునీల్ ప్రసాద్, రాజేశం,సేవా కార్యదర్శి ఉమాదేవి,వివిధ విభాగాల అధిపతులు,అధికారులు,ఉద్యోగులు, సేవా సభ్యులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

పుస్తకాల నర్సింగ్ రావు

వాస్తవం : రాజేంద్రనగర్




అంటరానితనాన్ని ఎదిరించి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగ ప్రదాతగా నిలిచారని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ లోని ఆయన విగ్రహానికి పుస్తకాల నర్సింగ్ రావు, మండల కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి పలువురు సిపిఐ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింగ రావు మాట్లాడుతూ... అజ్ఞానంపై పోరాటంలో భాగంగా 'చదువుకో పోరాడు సంఘటితం అవ్వు' అని అంబేద్కర్ ఇచ్చిన పిలుపు నేడు మన జీవనానికి దిక్సూచి అని పేర్కొన్నారు. కుల, మత, వర్గ విభేదాలు లేని సమసమాజ స్థాపన కోసం జీవితాంతం చేసిన కృషి ఎనలేనిదన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అని రాజ్యాంగం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. విద్యను ఆయుధంగా మలుచుకొని సామాజిక స్పృహ కలిగి ఉండడమే మనం అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు జే. ఆనంద్ గౌడ్, భంగి శ్రీనివాస్, జే. సదానంద గౌడ్, మధు, జి. సత్యం, సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# 543 నుంచి 850కి పెరగనున్న ఎంపీ స్థానాలు

**లోక్‌సభలో సీట్ల పెంపునకు కేంద్రం ప్రతిపాదన**



పార్లమెంట్‌లో లోక్‌సభ సీట్ల పెంపుపై కేంద్రం తాజా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీని ప్రకారం లోక్‌సభ సీట్లు 543 నుంచి 850కి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు తగిన డ్రాఫ్ట్ కాపీని రూపొందించిన కేంద్రం పార్లమెంట్‌లోని పార్టీలకు, ఎంపీలకు అందజేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో మూడు రోజులపాటు ఈ సమావేశాలు జరుగుతాయి.కేంద్ర ప్రతిపాదనల ప్రకారం.. లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 ఎంపీ సీట్లు 850కి పెరుగుతాయి. ఇందులో రాష్ట్రాల్లో 815 స్థానాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును కూడా పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. ప్రస్తుతం నారి శక్తి వందన్ అభినియం పేరుతో ఈ బిల్లును ప్రవేశపెట్టబోతుంది కేంద్రం. 2011 జనాభా లెక్కలకు అనుగుణంగా ప్రస్తుతానికి మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తారు. దీని ప్రకారం మహిళలకు పార్లమెంట్‌లో 273 సీట్లు వచ్చే అవకాశం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లును, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును త్వరలోనే పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలని కేంద్రం లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఈ రెండింటిని 2029 లోక్‌సభ ఎన్నికల్లో అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ఒక కమిటీని నిర్ణయిస్తుంది. ఈ కమిటీయే మహిళలకు సీట్లు కేటాయిస్తుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలైతే పార్లమెంట్ తోపాటు రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ మహిళలకు సీట్లు పెరుగుతాయి. ఈ బిల్లులు అమలు చేయాలంటే రాజ్యాంగ సవరణ అవసరం. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 55, ఆర్టికల్ 81లను సవరించాలి. ఇది 131వ రాజ్యాంగ సవరణ అవుతుంది.

# అంటరానితనాన్ని ఎదిరించిన నాయకుడు బిఆర్ అంబేద్కర్

మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు

వాస్తవం : అందోల్



అంటరానితనాన్ని ఎదిరించి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగ ప్రదాతగా నిలిచారని అందోల్ జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా జోగిపేట లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ... అజ్ఞానంపై పోరాటంలో భాగంగా 'చదువుకో పోరాడు సంఘటితం అవ్వు' అని అంబేద్కర్ ఇచ్చిన పిలుపు నేడు మన జీవనానికి దిక్సూచి అని పేర్కొన్నారు. కుల, మత, వర్గ విభేదాలు లేని సమసమాజ స్థాపన కోసం జీవితాంతం చేసిన కృషి ఎనలేనిదన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అని రాజ్యాంగం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. విద్యను ఆయుధంగా మలుచుకొని సామాజిక స్పృహ కలిగి ఉండడమే మనం అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పట్ల ప్రవీణ్, శ్రీనివాస్, మర్రి అరుణకుమారి, అరుణ్ కుమార్, జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- **మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**
- **మహిళా సాధికారతకు వీ-హబ్ కీలక వేదిక**
- **డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో కొత్త అవకాశాలు**

**వాస్తవం: పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**

మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో వీ-హబ్‌ను ప్రారంభించారు.వీ-హబ్ మహిళా సాధికారతకు శక్తివంతమైన వేదికగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. మహిళలు చిన్న వ్యాపారాల నుంచి సి ఇ ఓ స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. ఎసెచ్జీ ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ అవకాశాలు కల్పించి మహిళలను ఆర్థికంగా బలపరుస్తామని తెలిపారు.టి-ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికీ ఆధునిక విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు ఉంటాయని, విద్యార్థులు చిన్న వయసులోనే ఏ ఐ టూల్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.రామగుండం, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ ప్రాంతాల్లో డిజిటల్ లిటరసీ సమ్మర్ క్యాంపులు నిర్వహించి, తరువాత జిల్లావ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. టాస్క్ సెంటర్ ద్వారా యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని, ఇప్పటికే అనేక మంది మంచి ఉద్యోగాలు పొందారని చెప్పారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకింగ్, బ్రాండింగ్ అవసరమని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, వీ-హబ్ ద్వారా ఎస్ హెచ్ జీ ఉత్పత్తులకు అనుమతులు, మార్కెటింగ్, నాణ్యత మెరుగుదలలో సహకారం లభిస్తుందని తెలిపారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, మహిళా పారిశ్రామికవేత్తలకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు రామగుండంలో మరో వీ-హబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.







# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

వాస్తవం : గంభీరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, ప్రజాప్రతినిధులు, నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ అంటే ఒక ఆశయం అంబేద్కర్ అంటే ఒక అందరికీ ఆదర్శం ఒక అలుపెరుగన్నటువంటి సామాజిక విప్లవ చైతన్యం అందరి కోసం ఆదర్శమైన జీవితం గడిపిన ఒక గొప్ప వ్యక్తి అంబేద్కర్ తన కోసం కాదు సమాజ చైతన్యం కోసం తన జీవితం కేవలం తన కోసమే కాదు సమాజంలో అందరూ బాగుపడాలి అని ఈ సమాజంలో ప్రతి వ్యక్తి ధనం సంపదకు సంబంధం



లేకుండా స్వేచ్ఛగా బతకాలని అన్ని హక్కులు సమానంగా ప్రతి ఒక్కరూ పొందాలని ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ -నరసయ్య గౌడ్,ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్,వార్డ్ సభ్యులు ప్రజా ప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి సేవలు ఎనలేనవి

**అంబేద్కర్ జయంతోత్సవంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే బి**

వాస్తవం : సిరిసిల్ల

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు ఎనలేనవని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జయంతి వేడుకల సందర్భంగా అరైవ్...అలైవ్ కార్యక్రమంలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు.దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివనీ జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే కొనియాడారు.భారతరత్న అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ..అంబేద్కర్ ప్రపంచంలోనే పేరొందిన గొప్ప న్యాయవాది,మానవతావాది ఆని,లండన్‌లో ప్రముఖ విశ్వ విద్యాలయం అంబేద్కర్‌కు మాస్టర్ ఆఫ్ ఆల్ సైన్సెస్ ప్రధానం చేసిందన్నారు.అన్ని అంశాల్లో పట్టున్న గొప్ప సామాజిక సంఘ సంస్కర్త అని అన్నారు.దేశానికి ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమును రాసి భవిష్యత్తులో దేశం ఎదుర్కొనే అనేక సవాళ్లకు పరిష్కార మార్గాలు చూపారని కొనియాడారు.అంబేద్కర్ కలలు గన్న దేశంగా,సూపర్ పవర్ గా భారత్ ఎదగాలంటే



తల్లిదండ్రులు పిల్లలని చదువు వైపు ప్రోత్సాహించాలని , నేటి యువత అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అరైవ్ ..అలైవ్ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా రోడ్డు భద్రతా కార్యక్రమాలు నిర్వహించి వాహనదారులు,ప్రజలతో కలిసి ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించడం,సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐ నటేష్,ఆర్ఐ లు మధుకర్,రమేష్,ఎస్ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారులు రోడ్ల పక్కన స్థలం ఖాళీ ఉంటే డంపింగే

**వ్యర్థపదార్థాలు చెత్తతో దుర్వాసన**

వాస్తవం : చిగురుమామిడి

మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లాలంటే ఊరు శివారు ప్రాంతాల్లో చెత్త వ్యర్థాలను వేయడంతో దుర్వాసనతో బాటసారులు ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంతో పాటు సుందరగిరి,బొమ్మనపల్లి నవాబుపేట చిన్న ముల్కనూరు వంటి వివిధ గ్రామాలకు చెందిన చెత్త,వ్యర్థపదార్థాలను రోడ్ల పక్కన పడ వేయడంతో అవ్వి కుళ్లిపోయి దుర్వాసన ఆ ప్రాంతాల్లో వ్యాపిస్తుంది.ఇది ఆయా గ్రామాల ప్రజలు నిర్లక్ష్యంగా పడేస్తున్నారా?లేక రోజు ఆయా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లతో చెత్త వ్యర్థపదార్థాలు సేకరించి పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా రోడ్ల పక్కన లేదా గ్రామ శివారు ప్రాంతాల్లో ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ బాధ్యతారాహిత్యంగా చెత్త పడేస్తున్నారు. దీని ప్రభావం సమీప ప్రజలు ప్రయాణికులపై పడుతుంది.ఇక ఆయా గ్రామాల డంపింగ్ యార్డులు మాత్రమే నిరుపయోగంగా ఉంటున్నాయి.ఇక గ్రామాల్లో చికెన్,మాంసం వ్యాపారులు మాత్రం అసలు బాధ్యత లేకుండా వ్యవహ





రిస్తున్నారు. చికెన్,మాంసం వ్యర్థాలను ఆయా గ్రామాల సమీపాన రోడ్ల పక్కనే పడేసి వెళ్తున్నారు.అవ్వి కుళ్లి ఆ ప్రాంతాల్లో మరింత దుర్వాసన వస్తుందని ప్రజలు వాపోతున్నారు.వీటిపై సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రోడ్ల పక్కన చెత్త వ్యర్థాలు వేయకుండా అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

**సిరిసిల్ల విద్యుత్ శాఖ ఎస్ఈగా**

# టి వేణుమాధవ్ బాధ్యతల స్వీకారం



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా టి వేణుమాధవ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఇంతకు ముందు ఈ పదవిలో కొనసాగుతున్న బి బిక్షపతి ములుగు జిల్లా ఎస్ఈగా బదిలీ కావడంతో వారి స్థానంలో వేణుమాధవ్ ని నియమించారు.వేణుమాధవ్ ప్రస్తుతం కార్పొరేట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ ఉండగా,సిరిసిల్లకు బదిలీపై వచ్చారు.గతంలో జనగామ జిల్లాల్లో సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా సేవలందించారు.జిల్లాలో నాణ్యమైన విద్యుత్ సరఫరా, వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వేణుమాధవ్ తెలిపారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తానన్నారు.

# అంబేద్కర్ సేవలు మరువలేనివి



వాస్తవం : అడ్డగూడూరు

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్‌జయంతి వేడుకలు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో,ఎంపీడీఓ కార్యాలయంలో,మండల పరిధిలోని పలు గ్రామాలలోని గ్రామపంచాయతీలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.అడ్డగూడూరు, లక్ష్మిదేవికాల్వ,ధర్మారం,చౌళ్ళరామారం,గట్టుసింగారం, రేపాకడి,కోటమర్తి గ్రామలతో పాటు,పలు గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు వివిధ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు,దళిత సంఘ నాయకులు,గ్రామస్తులుపూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశంలో అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనిదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపీడీఓ శంకరయ్య, పలు గ్రామాల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




వాస్తవం



# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వనవాసికి వితరణ

**విద్యార్థుల్లారా.. దాతల సహకారాన్ని వమ్ము చేయకండి.**
**బాగా చదివి భావితరాలకు బాటలు వేయండి.**
**విద్యార్థి నిలయ కమిటీ కార్యదర్శి మురళీకృష్ణ**

**చర్ల : వాస్తవం**



మారుమూల అటవీప్రాంత గ్రామాలకు చెందిన పేద ఆదివాసీ విద్యార్థుల చదువులకు సహకరిస్తున్న స్థానిక వస్త్ర వ్యాపారి గాదంశెట్టి నరసింహారావు-ప్రసన్నలక్ష్మి దంపతులు అభినందనీయులని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అన్నారు.నరసింహారావు తండ్రి దివంగత గాదంశెట్టి బాలనర్సింహం వర్థంతి  సందర్భంగా వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు భోజనం,పండ్లు,స్వీట్స్ అందచేసారు.ఈ సందర్భంగా నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మురళీకృష్ణ ప్రసంగించారు. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని గాదంశెట్టి కుటుంబీకులు అందిస్తున్న సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ప్రతి ఏటా తమ తల్లిదండ్రులు బాలనర్సింహం - సుబ్బలక్ష్మి దంపతుల వర్ధంతి, జయంతి సందర్భంగా విద్యార్థి నిలయంకు వితరణలను అందచేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తుండటం సంతోషకరమని అన్నారు. దేశ వ్యాపితంగా వనవాసీ కళ్యాణ పరిషత్ గిరిజన విద్యార్థులు, ప్రజల విద్య ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని వెల్లడించారు. సంస్థ ఆద్వర్యంలో దేశ వ్యాపితంగా 245 విద్యార్థి నిలయాలను ఏర్పాటు చేసి జాతీయ భావాలు, దేశభక్తి కలిగిన విద్యార్థులను దేశానికి అందిస్తోందని తెలిపారు. వనవాసీ కళ్యాణ పరిషత్ కు ప్రభుత్వాల నుండి ఎటువంటి నిదులు రావని కేవలం గాదంశెట్టి కుటుంబం లాంటి దాతల ద్వారా నిదులను సేకరిస్తుందని పేర్కొన్నారు.గత రెండేల్లుగా పదుల సంఖ్యలో దాతలు ముందుకి వచ్చి విద్యార్థి నిలయ విద్యార్థులకు సహకారమందిస్తూ వారి చదువులలో బాగస్వాములు కావడం సంతృప్తినిస్తోందని అన్నారు. ఇకపై కూడా ఇటువంటి సహకారం అందచేసి విద్యార్థుల ఉన్నతికి పాటుపడాలని విజ్ఞప్తి చేసారు. విద్యార్థులు సైతం దాతల సహకారాన్ని వమ్ము చేయకుండా క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు.విద్యద్వారానే భవిష్యత్ ఉంటుందన్న విషయాన్ని గమనంలోకి తీసుకుని ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కొమరం భీం విద్యార్థి నిలయం సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ కమిటీ సభ్యులు పోలిన రమాదేవి, లవన్ కుమార్ రెడ్డి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

# అంబేద్కర్ లేని భారతదేశాన్ని ఊహించలేం

**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**వాస్తవం : రాజేంద్రనగర్**



ప్రజాస్వామ్య విలువల రూపకర్త,సామాజిక విప్లవకర్త, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేని భారతదేశాన్ని ఊహించడం అసాధ్యమని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పౌరులందరికీ సమాన హక్కులు, సమాన స్వేచ్చను కల్పించే రాజ్యాంగాన్ని అంబేద్కర్ మనకు అందించారని తెలిపారు. సామాజిక విప్లవంతో దళితులు, అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని అందించారన్నారు. ఆయన సమానత్వం ఆలోచన దేశ సామాజిక న్యాయానికి దిక్సూచి అని పేర్కొన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వై. శ్రీధర్,జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేష్,నందిగామ నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి మంగళారం శ్రీనివాస్,కోశాధికారి పలుగు చెరువు మహేందర్,ఎడ్ల కాడి సూర్యం, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హసన్ టాక్లీలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**వాస్తవం : మద్నూర్**

మద్నూర్ మండలంలోని హసన్ టాక్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను గ్రామ సర్పంచ్ మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామ సర్పంచ్ నక్కే వార్దత్తు మాట్లాడుతూ ప్రతి పౌరునికి హక్కులు కల్పించేందుకు,సమాజంలో అందరికీ సమానత్వం కల్పించేందుకు,స్వేచ్ఛాయుత జీవితం చట్టాలు,హక్కులు తదితర వాటిపై ఎంతో ఉన్నతమైన రాజ్యాంగం నిర్మించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు ఆయన చేసిన సేవలు అమోఘమని అందరూ ఆయన చూపిన బాటలో నడుచుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**కేశవపురం సర్పంచ్ బూర సరిత రమేష్ గౌడ్**



**వాస్తవం : మాడుగులపల్లి**

మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ బూర సరిత రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో అందరు కూడా సంఘటితంగా పనిచేయాలని కోరారు.చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నేటి యువత ఉన్నత విద్యను అభ్యసించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బూర సరిత రమేష్ గౌడ్,ఉప సర్పంచ్ గనిపల్లి సాయిలు,పంచాయతీ కార్యదర్శి సంతోష్ బిఎల్ఓ సంధ్యారాణి ఆశా వర్కర్ గోవిందమ్మ,బూర అచ్యుత్,వార్డ్ మెంబర్లు కే.రాజు,కే వసంత,ఏ సూరమ్మ,బి రేణుకమ్మ, గ్రామ ప్రజల బి. పర్వతాలు,బి.సత్తిరెడ్డి,డి.పూలమ్మ,అనంత చారి, విబికే.గనిపల్లి శంకర్, జి. శ్రీను,సియచ్ కమలమ్మ, టి.సతీష్ రెడ్డి,కే.వెంకటమ్మ,జి.మోహన్,టి.భారతమ్మ,యం. జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వాస్తవం : వేములవాడ



రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను వేములవాడ పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలోని వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని,ఆయన సాధన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.... బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించడం ద్వారానే సామాజిక సమానత్వం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ శాఖల అధికారులు,యువకులు పాల్గొన్నారు

## కులం,మతం కంటే
# భారతీయులుగా ఉండడమే సమాజానికి శ్రేయస్కరం

జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

వాస్తవం : హుస్నాబాద్



సామాజిక న్యాయం, సమానత్వం, పేద బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు 135వ జయంతి సందర్భంగా పలువురు నాయకులు ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. సమాజంలో అంటరానితనం, వివక్ష నిర్మూలనకు బాబా సాహెబ్ చూపిన మార్గంలో నడవాలని సంకల్పం తీసుకున్నారు. నాగారం రోడ్డులో పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ మరియు కౌన్సిలర్లు అలాగే ఆర్డీవో రామ్మూర్తి, ఎమ్మార్వో లక్ష్మారెడ్డి ఇతర అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే సూత్రాల ఆధారంగా ప్రజాస్వామ్యాన్ని బలపరచారు అనే విషయాన్ని గుర్తు చేశారు. దళితులు,వెనుకబడిన వర్గాలు తమ హక్కుల కోసం విద్యనభ్యసించి సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చిన విషయాన్ని చెప్పారు. కుల వ్యవస్థ సమాజానికి పెద్ద ప్రమాదమని, కులం మతం కంటే భారతీయులుగా ఉండడమే సమాజానికి శ్రేయస్కరమని అంబేద్కర్ చెప్పిన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ 135వ జయంతి



అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

భద్రాచలం ఎమ్మెల్యే... తెల్లం వెంకట్రావు

చర్ల : వాస్తవం

దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేద్దామని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. మంగళవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,పలువురు అధికారులు,రాజకీయ నాయకులు, సర్పంచులతో కలిసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని కొనియాడారు. అటువంటి మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని వెల్లడించారు.దానిలో భాగంగా భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.చర్ల మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు, మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు, అనంతరం తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో కె ఈదయ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లనే నేడు అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం సమాన హక్కులు లభిస్తున్నాయని గుర్తు చేశారు.చర్ల సీఐ ఏ రాజు వర్మ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వ్యక్తి కాదని, దేశంలో అన్ని వర్గాల ప్రజల సామాజిక న్యాయం కోసం కృషి చేసిన వ్యక్తి అని అన్నారు.ఆయన చూపిన బాటలో విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఆర్ నర్సిరెడ్డి, పి కేశవ్, పంచాయితీ కార్యదర్శి తోకల సురేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,పంచాయతీ ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, ప్రముఖ కాంట్రాక్టర్ కొటెరు శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ, చీమలమర్రి మురళీకృష్ణ, పోలిన లంక రాజు, జిల్లా టిడిపి నాయకులు, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు, ఆటో యూనియన్ అధ్యక్షులు పామర్రు బాలాజీ,ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ, జయంతి ఉత్సవ కమిటీ సమన్వయకర్త కొంగూరు రమణారావు, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తడికల లాలయ్య,మచ్చా రామారావు, జయంతి ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నరసింహారావు, కమిటీ కార్యదర్శి బందెల చంటి, ఉపాధ్యక్షులు ఎడెల్లి గణపతి, మచ్చ రాజా, కోశాధికారులు మచ్చ వీరభద్రం, మోత్కూరి ప్రభాకర్, సభ్యులు పొడుపుగంటి సమ్మక్క, కట్ట అమ్మాజీ, అలవాల కృష్ణ, నరసింహమూర్తి, కాళ్ళ కృష్ణ,తోటమల్ల విజయరావు, కారంపూడి సాల్మన్, కొప్పుల రాంబాబు, కొంగూరు సత్యనారాయణ, కొంగూరు శ్యామసుందర్, మేడబత్తిని గోవర్ధన్, చిట్టిమల్ల మురళి,మైపా జోగారావు, ముసలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు



వాస్తవం : మాడుగులపల్లి


మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు దాసరి నాగరాజు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి,జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి,జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ బొమ్మకంటి నరసింహ, మండల కిషన్ మోర్చా అధ్యక్షులు రాచకొండ దశరథ, మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్,మండల సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు,మండల నాయకులు పల్నాటి రామిరెడ్డి,ఐతేగోని సైదులు,భూ అధ్యక్షులు చిలుముల శ్రీనివాస్ రెడ్డి,నల్లబోతు సైదులు,వెంకన్న, రమేష్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో అంబేద్కర్ జయంతి



వాస్తవం : బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలో మంగళవారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్రం అనంతరం పరిపాలన సౌలభ్యం కోసం భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ అని కొనియాడారు. కోట్ల జనాభాతో విభిన్న జాతులు మతాలు సంస్కృతంలో కూడిన భారత దేశంలో పరిపాలన ప్రజాస్వామ్యబద్ధంగా కొనసాగుతూ అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయంటే అది రాజ్యాంగ స్ఫూర్తి అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత భారత నిర్మాణానికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్,బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డి,టౌన్ సీఐ శ్రీధర్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### కమాన్ ఏరియాలో
# ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రమాదాలు అధికంగా జరిగే (ఆక్సిడెంట్ స్పాట్) కమాన్ ఏరియాను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వాస్తవం : పెద్దపల్లి,ఏప్రిల్ – 14



మంగళవారం పెద్దపల్లి కమాన్ ఏరియాలోని(ఆక్సిడెంట్ స్పాట్) ప్రమాదాలు అధికంగా జరుగుతున్న రోడ్డును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ఈ ప్రాంతంలో వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని ప్రమాదాలను తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు.ఒక ప్రమాదం ఒక కుటుంబానికి తీవ్ర మానసిక,ఆర్థిక భారం కలిగిస్తుందని,ప్రతి ప్రమాదాన్ని అత్యంత గంభీరంగా పరిగణించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కమాన్ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, వాహనాల వేగాన్ని తగ్గించేందుకు రహదారిపై రబ్బర్ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయడం, రాత్రి సమయంలో స్పష్టంగా కనిపించే రిఫ్లెక్టివ్ స్టికర్లు అమర్చడం ద్వారా విజిబిలిటీ పెంచాలని తెలిపారు.రోడ్డు భద్రతపై సమగ్ర చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,ఏ.సి.పి.కృష్ణ,ట్రాఫిక్ సి.ఐ.అనిల్ కుమార్,ఎస్.ఐ.లక్ష్మణ్ రావు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీల్లో ఘనంగా
## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



వాస్తవం : మాదుగులపల్లి

మండలంలోని గ్రామపంచాయతీలలో మాదుగులపల్లి, గారకుంటపాలెం,కన్నెకల్, గుర్రప్పగూడెం, చిరుమర్తి, ఆగా మోత్కూర్, గండ్రవానిగూడెం,సీత్యా తండా, గ్రామాలలో సర్పంచ్ల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆరూరి నరేష్,పెద్ది కృపాకర్ గౌడ్, సర్నాల నాగరాజు, పందిరి మారయ్య, బొబ్బిలి కావ్య శ్రీనివాస్ యాదవ్, రాయరపు ఉమారాణి వెంకన్న,కూరెళ్ళ నాగమణి వెంకటాచారి,అండెం రేణుక యాదయ్య,ఉప సర్పంచ్లు,వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు డ్రైవర్ పై యాజమాన్యం దాడి



వాస్తవం : హుస్నాబాద్

జీతం అడిగిన పాపానికి యాజమాన్యం దాడికి పాల్పడిందని బాధితుడు పాక రాంప్రసాద్ వాపోయాడు. చర్చలకు అని పిలిచి అకారణంగా దాడి చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. హయ్యర్ బస్ డ్రైవర్స్ 42 మంది పక్షాన జీతం ఇవ్వమని అడిగినందుకు యజమానులైనా దొడ్ల అనిల్ రెడ్డి, బాలరాజ్ దాడికి పాల్పడ్డారని చెప్పారు. తక్షణమే డ్రైవర్లకు జీతాలు చెల్లించి, దాడికి పాల్పడిన ప్రైవేటు బస్సు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డ్రైవర్లు నిరసన తెలపడానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. అలాగే హయ్యర్ బస్ యూనియన్ అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ... ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. సమస్యను పరిష్కరించాల్సింది పోయి మరింత జటిలం చేయడం ఎంతవరకు సబబు అని అన్నారు. దాడి చేసిన వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి

వాస్తవం : మంథని



మంథని పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర ఐటీ,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.అనంతరం రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్తామని కేవలం దళితులకు సంబంధించిన వారే కాదు అని,అన్ని వర్గాలకు అన్ని కులాలకు సంబంధించినటువంటి వారు అని మంత్రి తెలిపారు.మా నాయకుడు రాహుల్ గాంధీ ప్రతి నిత్యం అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని చేతిలో పెట్టుకొని వాటికి అనుగుణంగా ముందుకు పోవాలని తెలుపుతున్నారని. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరికీ మేలు జరగాలి అందరు బాగుండాలని కోరుకుంటున్నాం అని అన్నారు.గత 10 సంవత్సరాల కాల హయంలో ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి బడుగు బలహీన వర్గాలకు ఇండ్లు ఇచ్చే కార్యక్రమం చేస్తా ఉన్నాం, మంథని పట్టణంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు మీద పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారి కోసం మంథనిలో బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ పెట్టడం జరుగుతుందని తెలిపారు.మా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.పోటీ పరీక్షలకు సమర్థమయ్య విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన చేపించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.అంబేద్కర్ చూపించిన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామని వారి ఆశయం సాధనలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ఎస్సీ సెల్ నాయకులు, సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# పోతిరెడ్డి పేటలో ఘనంగా అంబేద్కర్ జయంతోత్సవం

పాల్గొన్న గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్

శంకరపట్నం : వాస్తవం



అంబేద్కర్ 135వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేటలో మామిడి రమేష్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ భీ ఆర్ అంబేద్కర్ చిత్రపటాలను పూలమాలతో ఘనంగా సత్కరించినారు. ఈ జయంతి ఉత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ అంబేద్కర్ జన్మదినాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ వైజ్ఞానిక దినంగా ప్రకటించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఇంతటి ప్రపంచ మేధావి భారతీయుడు కావడం పట్ల భారతదేశంలోని ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు. ఈనాడు బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో కొంతవరకు అభివృద్ధి చెందడం అంబేద్కర్ వారి కొరకు చేసిన కృషి ఫలితమే తప్ప మరొకటి కాదని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశించినట్లుగా అధిక సంఖ్యాకులైన బలహీన వర్గాలు రాజ్యాధికారాన్ని అనుభవించినప్పుడు మాత్రమే నిజమైన స్వాతంత్ర్యము ఈ దేశానికి సిద్ధించినట్లనే, అతని కలను సాకారం చేయుటకు బడుగు బలహీన వర్గాలు అగ్రవర్ణాల నుండి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొనుటకు ఐక్యమత్యంతో ముందుకు కదిలినప్పుడు మాత్రమే అతడు ఆశించిన ఆశయం వాస్తవ రూపం దాలుస్తుందని ఆకాంక్షించినారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంతెన సుమలత, కమిటీ ప్రధాన కార్యదర్శి దేవునూరి కిరణ్ కుమార్, ఉప సర్పంచ్ బోల్లవేణి అజయ్, మంతెన సురేందర్, కంకణాల తిరుపతి, గ్రామపంచాయతీ సభ్యులు ఎడ్ల కుమార్, ఎలుక పెల్లి సాల మోహన్,జూపాక కృష్ణమూర్తి, జూపాక వెంకటేశ్వర్లు గూళ్ళ శ్రీనివాస్,నందిపేట పరమేశ్వర్, దేవు నూరి రవీందర్,ఎలుక పెల్లి మనీ,బండ అజయ్,పోగు సమ్మయ్య,కంకణాల శంకర్, కంకణాల సదానందం పాల్గొన్నారు.

### ట్యాంక్ బండ్‌లో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఘన నివాళులర్పించిన
## జూబ్లీహిల్స్ బిజెపి నాయకులు



వాస్తవం : జూబ్లీహిల్స్

భారతరత్న,రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు ట్యాంక్ బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి పూలు వేసి,దేశానికి చేసిన సేవలు గుర్తుచేసుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు బరిగేల జ్ఞానేశ్వర్, పులి రామ్మోహన్, బడుగు సతీష్ పాల్గొన్నారు.

# అదే వాస్తవం

## ఎట్టకేలకు తెల్సుకున్న కేటీఆర్

కె.ఆర్ ఉన్నమాట



ఎట్టకేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాస్తవాన్ని తెలుసోగలిగారు. తాము అధికారంలో ఉన్నప్పుడు అనేక పొరపాట్లు చేశామని, ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటా మన్నారు.ఇక మీదట కార్యకర్తలే కేంద్రంగా రాజకీయాలు చేస్తామని కూడా ఆయన అన్నారు. గడిచిన ఎన్నికల్లో కొన్ని జిల్లాల్లో నాటి బీఆర్ఎస్ సిట్టింగు శాసనసభ్యుల స్థానాలను కొన్నింటిని మార్చి ఉండి ఉంటే మళ్ళీ అధికారం బీఆర్ఎస్‌కే దక్కి ఉండేదన్న అభిప్రయాన్ని వ్యక్తం చేశారు.

- గత పాలనలో తప్పులు చేశామని అంగీకరించిన చిన్న సార్
- సరిదిద్దుకుంటామని భేషైన ప్రకటన
- సిట్టింగులను మార్చి ఉండాల్సిందన్న అభిప్రాయం వ్యక్తం
- కే.ఆర్ ఉన్నమాట ఎండగట్టిన అంశాలే నేటి కేటీఆర్ నోటి వెంట వెలుడిని మాటలు

**ఎట్టకేలకు** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాస్తవాన్ని తెలుసోగలిగారు.తాము అధికారంలో ఉన్నప్పుడు అనేక పొరపాట్లు చేశామని, ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటా మన్నారు.ఇక మీదట కార్యకర్తలే కేంద్రంగా రాజకీయాలు చేస్తామని కూడా ఆయన అన్నారు.గడిచిన ఎన్నికల్లో కొన్ని జిల్లాల్లో నాటి బీఆర్ఎస్ సిట్టింగు శాసనసభ్యుల స్థానాలను కొన్నింటిని మార్చి ఉండి ఉంటే మళ్ళీ బీఆర్ఎస్‌కే అధికారం వచ్చి ఉండేదన్న అభిప్రయాన్ని వ్యక్తం చేశారు.సిట్టింగు స్థానాలను మార్చిన నియోజకవర్గాల్లో ఫలితాలు అనుకూలంగా వచ్చాయని కేటీఆర్ గత పొరపాట్లను మంచిర్యాల జిల్లాలో పర్యటించిన సందర్భంగా నిర్మొహమాటంగా చెప్పారు.ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంచిర్యాలలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు.గత బీఆర్ఎస్ పాలనలో పొరపాట్లు చేశామని వాటిని సరిచేసుకుని ముందుకు వెళతామన్నారు.కార్యకర్తలే కేంద్రంగా రాజకీయాలు చేస్తామన్నారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పాదయాత్ర చేస్తానని కేటీఆర్ తెలిపారు. అదేవిధంగా తన సోదరి కవిత కొత్తపార్టీ విషయంపైన కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.పార్టీ ఏర్పాటు నిర్ణయం ఆమె

బీఆర్ఎస్ సిట్టింగు శాసనసభ్యుల్లో అనేక మంది అనేక అరాచకాలకు కేంద్రంగా మారారని ఎండగట్టడం చూశాం.సింగరేణి గనుల్లో కారు బోల్తా అనేక కథనం కూడా ఎన్నికల ముందు ప్రచురితం చేశాం. రామగుండం కమిషనరేట్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరాచకాలు తారాస్థాయికి చేరాయని ఎండగట్టాం.వీరికే మళ్ళీ పార్టీ టికెట్లు ఇస్తే ఒక్కరూ కూడా గెలిచే అవకాశం లేదని వాస్తవం పత్రిక క్షేత్రస్థాయి సర్వే రిపోర్టును ప్రచురితం కూడా చేశాం.ముఖ్యంగా ఇలాంటి ఎమ్మెల్యేల ఆగడాలను అరికట్టాల్సిన పార్టీ అగ్రనేత కేటీఆరే ఇలాంటివారికి అండగా ఉన్నారంటూ తీవ్ర స్థాయిలో వార్తలను ప్రచురితం చేశాం.నాడు వాస్తవాలను పార్టీ అధిష్టానం ఏ కోశాన పట్టించుకోలేదు. క్షేత్రస్థాయి పరిస్థితులను సరిదిద్దుకునే ప్రయత్నమే చేయలేదు.ముఖ్యంగా కేటీఆర్ అహంకార వైఖరి కూడా పార్టీ ఓటమికి కారణమైందనే విషయం పలుమార్లు హెచ్చరించాం.కేసీఆర్,కేటీఆర్ ప్రజలతో మమేకం కారు.వారి దర్శనం దక్కడం అసాధ్యమే అంటూ పలుమార్లు కథనాల రూపంలో రాశాం.అన్నింటికన్నా ముఖ్యంగా బీఆర్ఎస్ ఓటమికి రామగుండం కమిషనరేట్ పరిధిలో అక్రమ కేసుల

## సిట్టింగులకు సీట్లతో చేటే

సిట్టింగులకు టిక్కెట్లు నిజమా..? రాజకీయమా?

పక్క చూపుల్లో ద్వితీయ శ్రేణి బలమైన నాయకులు



### సిఎం కెసిఆర్ ప్రకటనతో కలకలం

వ్యక్తిగత వ్యవహారమని, వ్యక్తిగతంగా ఏర్పాటు చేసే పార్టీలకు ఓట్లు వేయర న్నారు.పిల్లలు తల్లిదండ్రులను సంతోషపెట్ట కున్నా పర్వాలేదు కానీ ఏడిపించొద్దనే చురకలు వేశారు.గడిచిన ఎన్నికల్లో ఓటమి అనంతరం కేటీఆర్ నోటి నుంచి గతంలో ఇలాంటి వ్యాఖ్యలు రాలేదు.మరి ఇన్నాళ్లకు కేటీఆర్ గత ఎన్నికల్లో ఓటమికి కారణాలు తెలుసుకోగలిగారా? అనే చర్చ నడుస్తోంది. వాస్తవానికి గడిచిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోబోతోందని, ప్రజల్లో వ్యతిరేకత ఉందని, నాటి బీఆర్ఎస్ సిట్టింగు శాసనస భ్యుల దారుణాలతో కారు బోల్తాపడుతోందని వాస్తవం పత్రికలో కేఆర్ ఉన్నమాట శీర్షికలో లెక్కకు మించి కథనాలు రాయడం అందరికీ తెల్సిందే. ముఖ్యంగా నాటి

బనాయింపులు పార్టీ కొంపముంచాయి. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌లో ప్రభావంతో ఈ కమిషనరేట్ పరిధిలో ఎందరో అమాయకుల మీద కేసులను బనాయించడంతో పార్టీపైన తీవ్ర ప్రభావం చూపింది.అదేవిధంగా సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలంతా అనేక అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు..వీరిని తప్పించి కొత్తవారికి పార్టీ టికెట్లు ఇస్తే గెలిచే అవకాశం ఉందంటూ వాస్తవం పత్రికలో సింగరేణి గనుల్లో కారు గల్లంతు అనే శీర్షికన కథనం ప్రచురితం చేశాం.ఆ కథనం నూటికి నూరుశాతం నిజమైంది. గడిచిన ఎన్నికల్లో బొగ్గు గనుల్లో కారు గల్లంతైంది.ఇలా ఒకటా రెండా అనేక

తప్పిదాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వచ్చాం.అంతెందుకు సిరిసిల్లలో కూడా కేటీఆర్ మెజార్టీ ఘననీయంగా తగ్గనున్నదని అనేక సందర్భాల్లో వార్తలను ప్రచురితం చేసిన విషయం తెల్సిందే.గడిచిన ఎన్నికల ముందు మంథని టు మధిర అదే ఊపు.. అదే గాలి..గెలిచేది కాంగ్రెస్సే అంటూ ఒక క్షేత్రస్థాయి పరిస్థితులను అద్దంపడుతూ కే.ఆర్ ఉన్నమాట శీర్షికన ప్రచురితం చేసిన విషయం అశేష పాఠకులకు తెల్సిందే.ఇలా అనేక రూపాల్లో గత బీఆర్ఎస్ పాలనపై ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితులను అద్దం పట్టిన సంగతి తెల్సిందే.ఇదంతా ఎందుకు వివరించాల్సి వచ్చిందంటే..ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాము గతంలో పొరపాట్లు చేశామని..వాటిని సరిదిద్దుకుంటామని ప్రస్తావించడం అభినందించాల్సిందే.పొరపాట్లు అందరూ చేస్తారు..వాటిని అంగీకరించి సరిచేసుకునే ప్రయత్నం చేయడం నిజంగా గొప్ప విషయమే.ఇప్పుడు కేటీఆర్ కూడా తమ గత పొరపాట్లను సరిద్దికుంటామని చెప్పడం గమనార్హం.సిట్టింగులను మార్చి ఉండి ఉంటే బాగుండేదని ఇక కార్యకర్తలను పట్టించుకుంటామని కేటీఆర్ చెప్పారంటే గతంతో కార్యకర్తలకు దూరంగా ఉన్నామని అంగీకరించడమే అవుతుంది.

కోటరీలు,భజనపరుల నడుమే కేటీఆర్ రాజకీయం నడవడం పార్టీ ఓటమికి కారణాల్లో ఒకటిగానే చెప్పవచ్చు. కేసీఆర్,కేటీఆర్ జనాల్లో మమేకం కారని,వారి దర్శనం దక్కదనే విషయం గతంలో చూశాం.ఈ విషయం పార్టీకి తీరని నష్టాన్ని మిగిల్చిన విషయం ఇప్పుడు కేటీఆర్ మాటల్లో ధృవీకరణ అయింది.మరి కేటీఆర్ నిజంగా తమ పొరపాట్లను గుర్తించారో లేక ఏదో మాట్లాడాలని మాట్లాడారో తెలియదు కానీ ఆయన మాటలను స్వాగతించాలి.

తాము పొరపాట్లు చేశాం..వాటిని సరిదిద్దుకుని పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకొస్తామని చెప్పడంలో చిత్తశుద్ధి ఉందా లేదా? అన్నది రానున్న రోజుల్లో తేలిపోతుంది.అన్నింటికన్నా ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోంది? ప్రజలు ఏం కోరుకుంటున్నారు? వారి బాగోగులను స్వయంగా పరిశీలిస్తేనే జనం మెచ్చిన నాయకుడు కాగలుగుతారు.కేటీఆర్ నేడో రేపో సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారంటూ భజన మీడియాలు ఊదరగొట్టే ప్రచారం చేయడం చూశాం.ఆ సందర్భంలో సీఎంగా కేటీఆర్ సరైనోడే ..కానీ..అనే శీర్షికన పతాక వార్త ప్రచురితం చేశాం. కేసీఆర్ వారసుడిగా సీఎంగా కేటీఆర్‌కి అన్ని అర్హతలున్నాయని,ఆయనకు విద్య,నైపుణ్యం పుష్కలంగా ఉన్నాయని కానీ ఆయన జన నాయకుడు కాదని విమర్శించాం.జనంలో మమేకం కాకుండా కోటరీ,భజన నేతలు, భారీ కాన్వాయ్‌ల మధ్యనే ఆయన రాజకీయం ఉందని విమర్శనాత్మక కథనం



# అందని నేత

## కారు ట్రబుల్‌కు ప్రధాన కారకుడు చిన్నసారే?

- ప్రజానేతగా ఎదగని వైనం
- కిందిస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోలేని నైజం
- కోటరీ రాజకీయాలు
- మందీ మార్బలాలు
- భజనపరులకు అందలం
- సామాన్యులకు దక్కని దర్శనం
- సిట్టింగుల ఆగడాలపై పట్టింపులేని యవ్వారం

వివరాలు..06లో..

కె.ఆర్ ఉన్నమాట

మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించాలని బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యేలా ప్రస్తుత పరిస్థితి ఉంది. ఈ ఎన్నికల్లో చాలా నియోజకవర్గాల్లో కారు స్పీడ్‌కు పూర్తిస్థాయిలో బ్రేకులు పడేలా ఉన్నట్లు క్షేత్రస్థాయిలోని ప్రజానాడి తేటతెల్లం చేస్తోంది.దీనికి ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతతోపాటు అనేక స్వీయ తప్పిదాలు కూడా ప్రధాన కారణంగా ఉన్నాయి.ముఖ్యంగా సీఎం కేసీఆర్, ఆయన తనయుడు మంత్రి కేటీఆర్ ప్రజల్లో ఉండి ప్రజానేతలుగా తమని తాము మలచుకోక పోవడమే నేటి దుస్థితికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు.

వాస్తవం

morning edition,Page 1
Source:https://epaper.vasthavamdaily.com/clip/26396

ప్రచురితం చేశాం.దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డితోపాటు ఆయన కుమారుడు ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌తోపాటు పలువురు నేతలు ప్రజల్లో మమేకం అవడంతోనే జననేతలుగా ఎదిగారని కేటీఆర్ విషయంలో ఇది పెద్ద వైఫల్యం అని చెప్పాం.ఇప్పుడు ఈ లోపాన్ని కేటీఆర్ గమనించుకున్నట్లున్నది..రానున్న రోజుల్లో పాదయాత్ర చేస్తా అని కేటీఆర్ ప్రకటించడం ఈ లోపాన్ని అధిగమనించడానికేనని అర్థం చేసుకోవాలి.ఏది ఏమైనప్పటికీ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జననేతగా ఎదిగే రాజకీయ మార్గాన్ని ఎంచుకున్నారనే చెప్పవచ్చు.ఇది ఆ పార్టీకి నూటికి నూరుశాతం మేలు చేసే అంశమే.గత తప్పులను సరిదిద్దుకుని కార్యకర్తలే కేంద్రంగా రాజకీయాలు చేస్తామని చెప్పడం ద్వారా పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటాననే సంకేతం ఇవ్వడం కేటీఆర్ ఇస్తున్నారు.ఇవన్నీ కేటీఆర్ తనకు తాను తెల్సుకున్న వాస్తవాలో లేక ఎవరైనా రాజకీయ వ్యూహకర్త ఇచ్చిన సలహాలో కానీ సరైన మార్గాన్నే కేటీఆర్ ఎంచుకున్నారను కోవాలి.మరి ఈ మార్గాన్ని చిత్తశుద్ధితో ఆచరించినప్పుడే అనుకున్న ఫలితాలు అందుతాయి. ఇక అనేక తప్పిదాలతో కేసీఆర్ కారు బోల్తాపడి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సీఎంగా రేవంత్ ప్రమాణం చేశారు.బీఆర్ఎస్ పొరపాట్లను అస్త్రంగా మలచుకుని అధికారాన్ని అందుకున్న రేవంత్ రెడ్డి కూడా అనేక పొరపాట్లను పదేపదే చేస్తున్నారు. సరిదిద్దుకునే ప్రయత్నమే చేయడం లేదు.అటు ఇంటా..ఇటు బయట ఆయన

మీద తీవ్ర అసంతృప్తి ఉంది.క్షేత్రస్థాయిలో కేసీఆర్ సర్కారే నయం అనే వాస్తవం ప్రజల్లో బలంగా ఉంది.నాడు కేసీఆర్ సర్కార్‌కి వ్యతిరేకంగా ఏం నడుస్తోంది.. అంతా చేయి అంటున్నారు అని ప్రజల్లో వైరస్‌లా ఉన్న మౌత్‌టాక్‌ని వివరించాం..ఇప్పుడు కూడా ఆ..ఏం నడస్తోందంటే కేసీఆరే నయం అనే మౌత్‌టాక్ జనాల్లో బలంగా ఉంది. అన్నింటికన్నా ముఖ్యంగా సీఎం రేవంత్ నోటిదురుసు మొత్తం పార్టీనే ముంచే ప్రధాన కారణంగా ఉంది.కేసీఆర్,కేటీఆర్‌లను మించిన అహంభావం రేవంత్‌లో ప్రజలు గమనిస్తున్నారు.వీటన్నింటికి తోడు పాలన మీద రెండేళ్లు పూర్తయినా పట్టు సంపాదించకపోవడం అతిపెద్ద వైఫల్యంగా చెప్పవచ్చు.కేవలం పచ్చ భజన మీడియానే నమ్ముకున్న రేవంత్ క్షేత్రస్థాయి వాస్తవాలను గుర్తెరగ లేకపోతున్నారు.ఇలా గత కేసీఆర్ సర్కార్ మాదిరిగానే పరిస్థితులు చేయిదాటక ముందే సరిదిద్దుకోక అంతా అయిపోయాక ఆకుల పట్టుకున్నట్లే రేవంత్ సర్కార్ పరిస్థితి ఉండబోతున్నదనేది వాస్తవం.నాడు కేసీఆర్ అయినా నేడు రేవంత్ అయినా ఒక్కటే.. జనం నాడి పసిగట్టలేక కోటరీలు, భజనపరుల నడుమే కాలం గడుపుతూ పార్టీ జెండాలు మోసిన నిజమైన కార్యకర్తలను, ఓట్లేసిన జనాలను పట్టించుకోకపోతే పతనం తప్పదు.నాడు కేసీఆర్‌కు పట్టిన పరిస్థితే రేపటిరోజున రేవంత్‌కు ఉండబోతోంది.ఇదే నూటికి నూరుశాతం చూడబోయే వాస్తవం.

....................

మానసాని కృష్ణారెడ్డి
9618616110

..............